

సీతారామయ్యగారికి సినిమాలకి అస్సలు పడదు. ఆయన దగ్గర సినిమాల గురించీ, సినిమా నటుల గురించి మాట్లాడుకోవాలంటేనే ఆ ఇంట్లో వాళ్లకి హడల్. పిల్లలెవరికయినా సినిమాకి వెళ్లాలనిపిస్తే ఆయనకి తెలియకుండా వెళ్లాల్సిందే. చూసొచ్చిన సినిమా బాగోగుల గురించి ముచ్చటించుకోవాలంటే ఆయనగారు ఇంట్లో లేకుండానన్నా వుండాలి లేదా ఆయనకు వినబడనంత దూరంలో రహస్యంగానైనా మాట్లాడుకోవాలి. అలాంటి సంభాషణలు ఆయన చెవిన పడకూడదు పడితే సహించరు.

అలాంటి సీతారామయ్యగారు ఉన్నట్టుండి మారిపోయారు. ఆయనకు సినిమాలంటే అత్యంత ప్రీతి పాత్రమైపోవడం, ఇంట్లో వారికి మాత్రమే కాకుండా, అయినవారికి, ఆయనతో చనువు ఉన్నవాళ్లకి కూడా అమితాశ్చర్యాన్ని కలుగజేసింది. ఆయన పరోక్షంలోనే ఆ విషయం గురించి అందరూ చెవులు కొరుక్కోవటం తప్ప ఎదురుపడి అడిగే ధైర్యం, చొరవ ఎవ్వరికీ లేదు.

ఒకప్పుడు సినిమా అంటే చాలు అగ్గి మీద గుగ్గిలం అయ్యే సీతారామయ్యగారు ఇప్పుడు రోజూ ఒక సినిమా.... ఇంకా చెప్పాలంటే ఒక్కొక్కరోజు, రోజుకు రెండేసి చొప్పున కూడా చూస్తున్నారు. అంతేకాదు ఇంట్లో కూడా టీ.వీలో సినిమా వచ్చిందంటే ఇక అక్కడే కూర్చుండి పోతున్నారు.

ఆయనలో ఈ మార్పుకి కారణం ఎవ్వరికీ అంతు పట్టటం లేదు. ఆయన సినిమాలు చూడటం వల్ల ఎవరికీ ఏ రకమైన నష్టం లేకపోయినప్పటికీ, ఆయనలో అంతటి మార్పు కలగటానికి కారణం తెలుసుకోవాలన్న ఆరాటం మాత్రం అందరికీ కలిగిన మాట వాస్తవం.

అందరికీ ఆసక్తి వున్నా పిల్లి మెడలో గంట కట్టేది ఎవరా అన్నట్లయ్యింది ఆ ఇంట్లో వాళ్ల పరిస్థితి. ఎవరికి వారే ఎదుటి వారిని రెచ్చగొట్టటం ప్రారంభించారు. కొందరు సరేనంటూ ప్రగల్భాలు పలికినా ఆయన ఎదుటపడే సరికి పిల్లిలా తప్పుకోవటం తప్ప పెదవి విప్పరేక పోవడంతో అందరికీ నిరాశ, నిస్పృహ తప్ప ఏం జరగలేదు. సీతారామయ్యగారిలో సినిమా పట్ల ఆసక్తి రోజు రోజుకు పెరుగుతూనే వున్నది.

ఓ రోజు మధ్యాహ్నం అందరూ కలిసి భోజనాలు చేస్తుండగా

“... సినిమా చూశావా? ఎలాగుంది?” చిన్నకూతుర్ని అడిగారు సీతారామయ్యగారు.

అందరి చేతుల్లో వున్న అన్నం ముద్దలు అలా ఆగిపోయినై. నోటిదాకా చేరలేదు. విస్మయంగా కొందరు, ఉత్సాహంగా కొందరు, బిడియంగా మరికొందరు చూస్తూ వుండిపోయారు.

“నాకు నచ్చలేదు” ముక్తసరిగా సమాధానం చెప్పింది చిన్నకూతురు.

“ఇంకా ఎవరూ చూడలేదా” అడిగారాయన అందర్నీ ఉద్దేశించి.

ఎవరూ మాట్లాడలేదు మొదట. ఓ రెండు నిమిషాలయ్యాక పెద్ద అల్లుడు “నేను చూశాను మామయ్య, కథ పాతదే కానీ, కథనం బాగుంది. డైరక్టర్ గొప్పతనం బాగా కనిపించింది” అన్నాడు ధైర్యం చేసి.

అవునన్నట్లుగా తలాడించారు సీతా రామయ్య గారు. ఆయన భోజనం పూర్తిచేసి తనగదిలోకి వెళ్ళిపోయాక అందర్లోనూ అదోరకం ఆనందం, స్వేచ్ఛవచ్చినై, ఒకర్ని చూసి ఒకరు ముసిముసిగా నవ్వు కున్నారు.

ధైర్యంగా మాట్లాడిన పెద్ద అల్లుడ్ని అంతా మెచ్చుకున్నారు. అందరూ తన మొగుడ్ని మెచ్చుకోవటంతో గర్వంతో కూడిన సంతోషం తొణికిసలాడింది పెద్ద కూతురి ముఖంలో.

“బావగారూ... బాగు న్నారా, సినిమా చూశారో లేదో ఇంతకీ బావగారు” అని ఛలోక్తి వదిలేడు సీతారామయ్యగారి బావ మరిది కోదండపాణి.

ఆయన డైలాగ్‌కి అందరూ ఘొల్లున నవ్వేరు.

“అఖరికి ‘అన్నమయ్య’ సినిమా అందరూ బాగుందంటున్నారు వెళ్దామండీ’ అని అడిగినా... ’అంతగా వెళ్ళాలని ఉంటే నువ్వు పిల్లల్తో వెళ్ళు’ అని భీష్మించుక్కూర్చున్న మనిషి ఇలా అయినారేమిటి మరి” తన ఆశ్చర్యాన్ని అందరికీ తెలియజేసింది సీతారామయ్యగారి సతీమణి తులసమ్మ.

“ఆఁ... ఆ రహస్యం ఇంకెన్నాళ్ళులే అక్కయ్యా. అదీ త్వరలోనే తెలిసిపోతుందిలే. పిల్లల్తో తను చూసిన సినిమాల గురించి చర్చించే దాకా వచ్చిన బావగారు, ఆయనకి సినిమా వ్యామోహం ఎందుకు కలిగిందో చెప్పరంటావా?... తప్పకుండా చెబుతారు చూడు” ధీమాగా అన్నాడు కోదండపాణి.

కొడుకులూ, కోడళ్ళు, కూతుళ్ళు, మనమలు చాలామంది కోదండపాణి అభిప్రాయంతో ఏకీభవించారు. అయినా అంతవరకు ఓపిక పట్టటం ఎందుకు లెమ్మని పెద్ద అల్లుడ్ని, పెద్దకూతుర్ని కాసేపు పొగిడి, సీతారామయ్య గారికి సినిమా ఆసక్తి కలగటానికి కారణ ములు తెలుసు కునే బాధ్యతని ఆ ఇద్దరికీ అప్పగించి ఒప్పించారు మిగిలిన వారంతా. ఆ సాయంత్రం, సీతా రామయ్యగారు సినిమాకి వెళ్ళకుండా వుంటే టీ కప్పుతో వెళ్ళి ఆ రహస్యం తెలుసుకునే ప్రక్రియ



ప్రారంభిం చేందుకు ప్రణాళిక సిద్ధంచేసి ముందుగా పెద్ద కూతుర్ని పురమాయించారందరూ. ఆమె వెళ్ళిన అయిదు నిమిషాలకు పెద్ద అల్లుడు వెళ్ళి చర్చిలో పాలుపంచుకోవాలని ప్లాను.

“ఆయన చెప్పే విషయాలు ప్రత్యక్షంగా

# పోతే నయం

పెనుమాక నాగేశ్వరరావు



వినాలని వుందండి. మీరు అడిగేటప్పుడు నేను అక్కడికే వచ్చి కూర్చుంటా కాసిని బియ్యం చేటలో పోసుకుని" అన్నది తులసమ్మ.

"కాని అమ్మా... నువ్వాయనతో వాదన పెట్టుకోకూడదు మరి. గతంలో ఆయన సినిమాకి తీసుకు వెళ్ళలేదనే ఉక్రోషాన్ని బయట పెట్టి వాదనకు దిగితే ఆయనే చెప్పరు మరినీ ఇష్టం" చిన్న కొడుకు తల్లికి సలహా యిచ్చాడు.

అవునంటూ అందరూ ఆమెకి పరిపరి విధాల జాగ్రత్తలు చెప్పిగానీ, ఆమె కూడా చర్చిలో పాల్గొనటానికి ఒప్పుకోలేదు.

ఊహించినట్లుగానే ఆ .రోజు సాయంత్రం సీతారామయ్యగారు సినిమాకి వెళ్ళలేదు. నిజానికి ఆయన కూ్కడా సినిమాల గురించీ, ఆయన సినిమాలపై వ్యామోహం కలిగిన కారణాల గురించి కుటుంబ సభ్యుల్తో ముచ్చటించాలనే వుంది. అయితే అవకాశం కోసం ఎదురు చూస్తున్నారాయన కూడా. తనంతట తనే ఆ ప్రస్తావన తీసుకురావటానికి ఆయనకి కొంచం ఇబ్బందిగా వున్నది. ఆయన పెద్దరికమూ, సినిమా పట్ల ఆయనకు గతంలో వున్న అభిప్రాయాలు, పిన్నలు, పెద్దలు అప్పటివరకూ ఆయన దగ్గర సినిమా ముచ్చట్లు జరపాలంటే భయపడిన విషయమూ ఆయనకు అవరోధంగా నిలిచాయి. ఎవరైనా తమంటే తామె ఆ విషయాన్ని గురించి అడిగితే బాగుంటుందనే ఉన్నది సీతారామయ్యగారి మనసులో.

రోగే పాలే కోరాడన్న విధంగా ఆపూట అవకాశాలన్నీ అలా కలసి వచ్చినై. పెద్ద కూతురు టీ కప్పుతో ప్రత్యక్షం అయ్యేసరికి ఆయన ఆలోచనలకు అంతరాయం కలిగింది.

"కూర్చో సుగుణా" అన్నారాయన కప్పు అందుకుంటూ.

'అమ్మయ్యా' అనుకుని కుర్చీలో కూర్చున్నదామె.

"టీ ఎలా వుంది నాన్నగారూ..... ఈ పూట నేనే తయారు చేశా" అన్నది సంభాషణకు ముందు మాటగా.

"బావుందమ్మా...... మీ అమ్మకన్నా చక్కగా చేశావ్..... టీ అంటే ఇట్లా వుండాలి" నవ్వుతూ చెప్పాడు.

"రేపట్నించి నువ్వే పెట్టివ్వమ్మా టీ మీ నాన్నగారికి..... నాకు నీ అంత బాగా చేతకాదులే" అంటూ అక్కడికి చేరుకున్నది తులశమ్మ. ఎప్పుడెప్పుడు అక్కడికి చేరుకుందామా అన్న ఆతృత ఆమెని, అనుకున్న సమయానికంటే ముందుగానే అక్కడికి చేర్చింది.

"పొగిడిందీ మన అమ్మాయినే కదు టే.... అయినా అంతగా అసూయ పడతావేం..... ఇక కోడలు పిల్లని మెచ్చుకుని వుంటే ఎంత యాగీ చేసేదానివో" అని చమత్కరించాడాయన.

"నాకు అసూయా లేదూ ఏం లేదు. మీరు ఉన్నమాటే చెప్పారు. నేనూ ఉన్నమాటే అన్నాను" మాటల్లో నిష్ఠూరం దాచలేకపోయింది తులశమ్మ.

తల్లి ఉక్రోషం చూసి నవ్వుకున్నది సుగుణ.

సుగుణ వచ్చి అయిదు నిమిషాలు కావడంతో రంగ ప్రవేశం చేశాడు పెద్దల్లుడు ప్రతాప్. ఇంకా అసలు విషయం ప్రస్తావించనే లేదన్న విషయం అతనికి తెలియలేదు. మిగిలిన కుటుంబ సభ్యులందరూ సీతారామయ్యగారి సమాధానం

ఏమిటో, అక్కడ చర్చ ఎలా సాగుతున్నదోనన్న ఉత్సుకతతో సతమతమైపోతున్నారు.

"డాడీ.... మిమ్మల్నొక మాట అడగాలని వుంది... కోప్పడ కూడదు" బిడియంగా అడిగింది సుగుణ.

"అడుగమ్మా" టీ తాగుతూ అన్నారు సీతారామయ్యగారు.

"మీరు సినిమాలంటే చాలా చిరాకు పడేవారు కదా..... అలాంటిది ఇప్పుడేంటి మాకన్నా ఎక్కువ ఇంట్రెస్టింగా సినిమాలు చూస్తున్నారు" అడిగేసింది ధైర్యం చేసి.

ఒక్కసారి పెద్దగా నవ్వేడాయన.

తల్లీకూతుళ్ళు ఒకర్నొకరు చూసుకుని ముసి ముసిగా నవ్వుకున్నారు.

"ఈ విషయం ఏదో ఒక రోజు నన్నడుగుతారనే అనుకుంటున్నానమ్మా. నువ్వే అడుగు తావని కూడా అనుకున్నాను. నేను అనుకున్నట్లే అయ్యింది. కాకపోతే నువ్వు మీ అమ్మని, మీ ఆయన్ని కూడా వెంటబెట్టుకు వచ్చావ్".

ఏం సమాధానం చెప్పాలో తెలీక నవ్వి వూరుకున్నది సుగుణ.

"వెళ్లిపొమ్మంటే నే వెళ్తాలే.... మీరే మాట్లాడుకోండి" నిష్ఠూరంగా అని కుర్చీలోంచి లేవబోయింది తులశమ్మ.

"ఎవ్వరూ వెళ్లక్కర్లేదు.... ఇక్కడే కూర్చోండి. ఇంకా నన్నడిగితే.... ఇంట్లో ఎవరెవరున్నారో అందర్నీ రమ్మనండి. లేకపోతే మనం నలుగురుమే హాల్లోకి వెళ్ళి అందర్నీ అక్కడకు రమ్మందాం. అందరికి ఒకేసారి చెప్తాను. ఈ సందేహం మీకు మాత్రమే కలిగింది కాదుగా..... ఈ ఇంట్లో వాళ్ళందరికి నా సినిమా ప్రహసనం ఓ ప్రశ్నార్థకంగా మారిపోయింది. అవును కదూ" అన్నారాయన.

"సరే" నంటూ లేచారు. అందరూ హాల్లోకి చేరారు.

పెద్దలూ, పిన్నలూ అంతా హాల్లో సమావేశమయ్యారు. రెండు సీలింగ్ ఫాన్లు ఫుల్ స్పీడ్‌లో తిరుగుతున్నాయ్. వాటి శబ్దం తప్ప మరే శబ్దమూ వినిపించటం లేదు. అందరికీ మధ్యగా వాలు కుర్చీలో పడుకున్న సీతారామయ్యగారు లేచి కూర్చున్నారు. అందరూ ఉత్సుకతతో ఆయన మాటల కోసం చెవుల్ని రిక్కించుకుని మరీ కూర్చున్నారు.

"సుబ్బారావని నాకో బాల్య స్నేహితుడు వున్నాడు. మీ అమ్మకు బాగా తెలుసువాడు. వాడికి చిన్నప్పటి నుంచీ సినిమాలంటే మహా పిచ్చి. వాడితో కలసి అప్పట్లో నేనూ కొన్ని సినిమాలు చూశాను. నాకు ఉద్యోగం వచ్చాక ఆ వూరు వదలి



## శుభ సంకల్పం

నేను నటుడ్నవుతానని గాని మేకప్పేసుకొని ఇలా షాట్ కోసం వెయిట్ చేస్తానని గాని కలలో కూడా అనుకోలేదు. అయితే నటుడిగా బిజీ అయ్యానంటే అది దైవఘటన అనుకోవాలి.

'శుభసంకల్పం' చిత్రంలో రాయుడి పాత్రకి ఓ నటుడిని ఎవర్నో ఫిక్స్ చేయాలని దాదాపు వారం రోజులు వెయిట్ చేశాను. కాని కమల్‌గాని, బాలుగాని మిగతా వాళ్ళందరి విషయాలూ మాట్లాడతారు గాని రాయుడు పాత్రని గురించి మాట్లాడలేదు. నేను ఎవ్రా వేసేది అని ఆ పాత్రని గురించి బ్రీఫ్ చేశాను. "ఇంకెవరు? నువ్వే!" అన్నారు యుక్తకంఠంతో. నిజంగా అది శుభసంకల్పమే!

- సాయిరాం

వెళ్లిపోవటంతో సుబ్బారావుని కూడా వదలి వెళ్ళాను. అటు తర్వాత ఒకటి, రెండు సార్లు మాత్రమే వాడు, నేనూ కలుసుకున్నాం. అయితే అప్పట్నుంచీ ఇప్పటిదాకా ఉత్తరాలు మాత్రం వ్రాసుకుంటూ వున్నాం."

"ఓ మూడు నెలల క్రితం వాడు మనింటికి వచ్చాడు. మీకు గుర్తుండే వుంటుంది. దాదాపు పాతిక సంవత్సరాలు తర్వాత మేము కలుసుకున్నాం. వాడికి ఇప్పటికీ సినిమాలంటే ఇష్టం ఏ మాత్రం తగ్గలేదు. వాడికోసం, వాడి స్నేహం కోసం, వాడితో పాటు మొన్న సినిమాకి వెళ్లాను. నేను వాడితో సినిమాకి వెళ్లినందుకు వాడు చాలా చాలా ఆనందపడ్డాడు. అందుకే నే వెళ్లింది కూడా."

అందరూ చాలా శ్రద్ధగా ఆయన గారి మాటలు వింటూ కూర్చున్నారు.

"ఆ సినిమా బాగోగుల విషయం పక్కన పెడితే, పాతిక సంవత్సరాల తర్వాత మొదటిసారి సినిమాకి వెళ్ళిన నాకు ఓ అనుమానం, దాన్తోపాటే ఓ ఆలోచన కూడా కలిగినయ్. అవి ఎంత వరకు సమంజసమో నాకు నేనే నిర్ధారించుకునేందుకు, సుబ్బారావు వెళ్లిపోయాక నేను ఒక్కడ్నే మరో రెండు సినిమాలు చూశాను వరసగా. నా అనుమానం మరింత బలపడింది. నా ఆలోచన సరయినదనే నమ్మకం మరింత పెరిగింది."

"సినిమాలపై నాకు ఇష్టత ఏర్పడటానికి ముందు సినిమా హాళ్ల గురించి కాస్త చెప్పాలనిపిస్తున్నది. అది చెప్పాక సినిమాల గురించి చెప్తా" అంటూ అందరివంకా చూశారు చిరునవ్వుతో.

"రేషన్ షాపుల దగ్గర, కుళాయి నీళ్ళ దగ్గర, కరెంటు బిల్లులు చెల్లించే చోట కనుపించని క్రమ శిక్షణ సినిమా హాళ్లల్లో కనిపించింది నాకు. క్యూలో వెళ్లకపోతే కర్ర పుచ్చుకుని కొట్టేందుకు టికెట్ కౌంటరు దగ్గర భీకరంగా కన్పించే ఓ మనిషి దర్శనం ఇస్తుంటాడు. అలా ప్రతి ఒక్కరూ 'క్యూ'లోనే రావడం నే గమనించిన విషయం. నేనూ అలా టికెట్ తీసుకుని ఓ పక్కగా నిల్చుని ఆ పరిసరాలని గమనించసాగేను. 'మీ సైకిళ్లు పోయిన మా బాధ్యత లేదు' అన్న బోర్డు నన్ను వెక్కిరిస్తున్నట్లు కన్పించింది. మనసులో కలిగిన సందేహం వెంటనే తీర్చేసుకోవటం మంచిదని ఆ సైకిల్ స్టాండ్ యజమాని దగ్గరకు వెళ్లి, "సైకిళ్లు, స్కూటర్లు పెట్టుకున్న వాళ్లు టికెట్ తీసుకుంటున్నారు గదయ్యా..... మరి మీ బాధ్యత లేకపోవటం ఏమిటా" అనడిగేను. అతను నావైపొకసారి నిర్లక్ష్యంగా చూశాడు. మీరు డబ్బులిస్తుంది ఇక్కడ మీ బండ్లు పెట్టుకోవటానికి చోటు ఇస్తున్నందుకే. అంతేగానీ మీ బళ్లు మేం కాపలా కాస్తామని కాదు" అతడి సమాధానం విని నివ్వెరపోయాను."

"సినిమాలకి వెళ్లేవారంతా హాలు యజమాన్ని ఎందుకు అడగరో! మేమంతా మీ హాలుకి రావాలంటే వాహనాలు లేకుండా రావాలా? ఒక వేళ బండ్ల మీద వస్తే వాటిని ఎక్కడైనా భద్రంగా పెట్టుకునే సదుపాయం చేయాల్సిన బాధ్యత మీకు లేదా అని ఎందుకు అడగరూ? అనిపించింది. ఇక తర్వాత హాల్లోకి వెళ్లి కూర్చున్నాను. తెర తొలిగింది. ముందుగా ప్రేక్షకులకు విజ్ఞప్తి అన్న బోర్డు కనిపించింది తెరపైన. 'హాలులో పొగ త్రాగరాదు'

## ఆరోగ్యానికి ఓ ఆరు సూత్రాలు

ఏదికాలాల పాటు ఆరోగ్యంగాను, ఆనందంగాను ఉండాలంటే ఈ క్రింది చెప్పిన ఆరోగ్య సూత్రాలు పాటించిచూడండి.

***1. సమయపాలన:***

ఉదయం నిద్రలేవడం దగ్గరనుంచి వ్యాయామం, ఆహారం, నిద్ర వరకు దినచర్య ఓ క్రమబద్ధంగా సాగాలి. ఈ విధమైన సమయపాలన వలన క్రమశిక్షణ అలవడి టెన్షన్లు, ఒత్తిడి తగ్గుతాయి. తద్వారా వివిధరకాల వ్యాధులబారిన పడకుండా జాగ్రత్తపడవచ్చు.

***2. వ్యాయామం:***

క్రమంతప్పక ప్రతిరోజు కనీసం అరగంట సేపైనా వ్యాయామం చేస్తే స్థూలకాయం, హృద్రోగాల వంటి ఎన్నో సమస్యలు బారిన పడకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చు. అలాగే వ్యాయామం చేస్తున్నప్పుడు శరీరంలో విడుదలయ్యే ఎండార్ఫిన్లు వివిధరకాల నొప్పులను తగ్గిస్తాయి.

***3. పోషకాహారం:***

మీరు తీసుకునే ఆహారంలో శరీరానికి అవసరమైన అన్నిరకాల పోషకపదార్థాలు అందుతున్నదీ లేనిదీ చెక్‌చేసుకోవాలి. ప్రొటీన్లు, విటమిన్లు, కార్బోహైడ్రేటులు, ఖనిజాలు వంటివి ఆహారం ద్వారా లభించాలి. ఆహారం విషయంలో క్రమశిక్షణ చాలా అవసరం. వేళకు భోజనం చేయాలి. నూనె పదార్థాలు, మసాలాలు, పులుపు, కారం తగ్గించి పళ్ళు, పళ్ళరసాలు ఎక్కువ తీసుకుంటూ ఉండాలి.

***4. రెగ్యులర్ చెకప్:***

అనారోగ్యం వచ్చినప్పుడు డాక్టర్ దగ్గరకు ఎలాగో వెళతాం. అయితే అసలు జబ్బులేవి రాకుండా ఉండాలంటే ముందు జాగ్రత్త పడాలి. ఇందుకుగాను, ప్రతి ఆరునెలలకు ఒకసారి బి.పి., షుగర్, కొలెస్ట్రాల్ టెస్టులు చేయించుకోవాలి. అలాగే నలభై పైబడిన స్త్రీలు కేన్సర్ పరీక్ష చేయించుకోవడం కూడా చాలా అవసరం.

***5. పర్యావరణ పరిశుభ్రత:***

జబ్బులకు కారణమయ్యే సూక్ష్మజీవులు మనచుట్టూనే పెరుగుతుంటాయి. ముఖ్యంగా చెత్త, చెదారం, మురుగు మీద ఇవి ఎక్కువగా వృద్ధి చెందుతాయి. కాబట్టి చుట్టూ పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవడం చాలా అవసరం. రోజు రెండు పూటలా స్నానం చేయడం, కాచి చల్లార్చిన నీరు తాగటం వంటివి తప్పక పాటించాలి.

***6. విశ్రాంతి అవసరమే!***

రోజుకు ఇరవైనాలుగు గంటలైనా సరిపోవడం లేదని వాపోతారు కొందరు. ఇలా ఉరుకులు పరుగులతో రోజంతా పనిచేయడం ఎంతమాత్రం మంచిది కాదు. టెన్షన్లు, ఒత్తిడి ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. కనుక రోజులో కనీసం ఆరు, ఏడు గంటలైనా విశ్రాంతి తీసుకోవాలి. అంటే మనిషి కనీసం ఆరేడు గంటలు నిద్రపోవాలన్నమాట. అయితే 'ఇన్‌సోమ్నియా' (నిద్రలేమి) తో బాధపడేవారు అలక్ష్యం చేయక డాక్టర్‌ని సంప్రదించాలి.

మరి పైన చెప్పినవి పాటించి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటారుగా!!

**-ఆదెళ్ళ శివకుమార్**

బాగానే వున్నది. 'ముందు సీట్లపై కాళ్లు పెట్టరాదు' అదిక్కూడా బానే వుంది. 'టికెట్ ముక్క అడిగినప్పుడు చూపవలెను' అదీ బాగానే వుంది. 'కరెంట్ లేకపోయినచో ఏ.సి వేయబడదు.....' 'హాలులో కిళ్లీలు, పాన్‌పరాగ్‌లు నిషేధించబడినవి' అదీ బాగానే వున్నట్లనిపించింది. తినుబండారములు, కూల్ డ్రింక్స్, టీలు హాలు లోనికి అనుమతించబడవు...... పేరుకు విజ్ఞప్తులే కానీ అవన్నీ చూశాక హెచ్చరికల్లా వున్నాయి. ఆజ్ఞల్లా అనిపించినై. అయినా ప్రేక్షకులు వాటిని తు.చ తప్పకుండా పాటిస్తున్నారు. అలా సినిమా హాళ్లో జనానికి క్రమ శిక్షణ నేర్పుతున్నాయని పించింది.

"సినిమాలు చూసి ప్రజలు బాగు పడుతున్నారో, చెడిపోతున్నారో చెప్పలేం కానీ, సినిమా హాళ్ల మూలంగా మాత్రం జనం క్రమ శిక్షణ అలవరచుకొంటున్నారేమో! అనిపిస్తున్నది."

"ఇక సినిమాల గురించి.... ఏ సినిమా చూసినా, అశ్లీలం చూపినా, బూతు పదాల్తో పాటలు కట్టినా, శృంగారం వొలక బోసినా అన్నింటినీ...... క్షమించేయ వచ్చునిపిస్తున్నది నాకు. ఎందుకో తెల్సా? సినిమాల్లో ధర్మాన్నే బ్రతకనిస్తున్నారు, అన్యాయాన్ని ఓడిస్తున్నారు. అక్రమాలను ఎదుర్కొంటున్నారు, మంచి తనానికి, మానవత్వానికి అంతిమ విజయంగా మలుస్తున్నారు. ఈ మంచి పనులన్నీ చేసేవాడ్ని, అక్రమాలపై తిరగబడే వాడ్నే 'హీరో' అంటున్నారు కానీ నిజ జీవితంలో మనం చూస్తున్నదేంటి.... అక్రమాలు చేస్తున్న వాళ్ళు, చేయిస్తున్నవాళ్లు హీరోలుగా చలామణీ అవుతున్నారు. న్యాయం కోసం తాపత్రయ పడేవాడ్ని పిచ్చివాడంటూ పట్టం కడుతున్నారు. నిజం చెప్పేవాడ్ని తిక్క శంకరయ్యా అంటున్నారు. స్వార్థపరుల్ని బ్రతక నేర్చిన వాడంటూ భుజం తడుతున్నారు.

"అందుకే.... అందుకే ఈ వాస్తవం జీవితంలో, అన్యాయాన్ని ఎదిరించలేని అసమర్థతలో, మానవత్వానికి మంచి తనానికి విలువ నీయటం చేతకాని సమాజంలో కంటే కాసేపయినా ఆ ప్రపంచంలో కూర్చుంటే ప్రశాంతంగా వుందనిపిస్తున్నది.

"నీతి, న్యాయం, ధర్మం, ఇవన్నీ ఎక్కడ బ్రతుకుతున్నాయ్....? సినిమాల్లో తప్ప! సిన్సియారిటీ, క్రమశిక్షణ, అంకిత భావం, త్యాగం, దేశభక్తి..... ఇవన్నీఎక్కడ కనిపిస్తున్నాయ్ సినిమాల్లో తప్ప..... అందుకే.... అందుకే నాకు సినిమాలంటే ఇష్టం ఏర్పడింది. ఆ ఇష్టాన్ని నేను ఇంకా, ఇంకా పెంచుకుంటాను." అంటూ ముగించారు సీతారామయ్యగారు.

ఆ ఇల్లంతా కరతాళధ్వనుల్తో మారు మ్రోగిపోయింది.

❋



## మతాష్!!

నిజజీవితంలోనే కాదు. సినిమా జీవితంలో కూడా సెన్సిటివ్‌గా వుండకూడదు. దెబ్బకి దెబ్బ తియ్యాలి. అప్పుడే మనల్ని చూసి ఎదుటివాళ్ళు భయపడతారు. మనకివ్వవలసిన రెస్పెక్టు ఇచ్చితీరతారు అవతలివాళ్ళు మంచిగా. ఫ్రెండ్లీగా ఓ మెట్టు దిగి మాట్లాడితే నేను నాలుగు మెట్లు దిగి మాట్లాడతాను. వాళ్ళు పోజు చూపించి ఓ మెట్టెక్కి మాట్లాడితే నేను పదిమెట్లెక్కి మాట్లాడతాను. అంతకీ పేట్రేగిపోతే మతాష్! అంటుంది విజయశాంతి సీరియస్‌గా.

**- సాయిరాం**